MAKAM GANGADHAR NETHA
President (GHMC)
Telangana Building Planners Association
E-mail ID : sriswamiplanners@gmail.com
TS-bPASS
వాస్తుకి బిల్డింగ్ ప్లానింగ్, నక్ష చేయబడును
డిజిటల్ లాండ్స్ సర్వే, లే-అవుట్లు,
నక్ష ప్లానింగ్ చేయబడును,
SRI SWAMI ASSOCIATES
ARCHITECTS • ENGINEERS • SURVEYORS
We Undertake Building Plans, Lay-Out Plans & Permissons, LRS, BRS, Tax Assesments
Auto DCR Online Up Loading, Pre DCR Cad Drawing
భవన నిర్మాణం దరఖాస్తు కొరకు సంప్రదించండి.
GHMC, HMDA, DTCP, TS-bpass - Layout`s, Building Permissions
H.No. 11-5-565, Bhagya Laxmi Towers, Opp: GHMC Circle Office, Saroornagar, Hyderabad - 500035
Mob : 9393929595

క్రైమ్ THE మిర్రర్®
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
మంగళవారం 15-7-2025 పబ్లిషింగ్ సెంటర్ : హైదరాబాద్



## ప్రతి పేదవాడికి రేషన్ కార్డు...
# ఆకలి తీర్చే గొప్ప ఆయుధం

- రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం
- నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదు
- మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా
- బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారు
- తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, (క్రైమ్ మిర్రర్):** తిరుమలగిరి బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ...బీఆర్ఎస్ ప్రభుత్వ పదేళ్ల పాలనలో ఒక్కరికి కూడా రేషన్ కార్డు ఇవ్వ లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. పేదవాడికి సన్న బియ్యం ఇచ్చి..బుక్కెడు ముద్ద పెట్టాలని ఆలోచన సైతం గత ప్రభుత్వంలోని పెద్దలు చేయలేదని మండిపడ్డారు. సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గంలోని తిరుమలగిరిలో రేషన్ కార్డుల పంపిణి కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. అలాగే పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఆయన.. రూ. 34. 20 కోట్ల విలువైన పనులు సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలో రేషన్ షాపులు తెరవలేదని.. బెల్ట్ షాపులు తెరిచారంటూ వ్యంగ్యంగా అన్నారు. రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం ఇస్తుంటే.. ఓర్వ లేక తమ ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయంటూ మండిపడ్డారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేస్తున్నామని.. రైతు బోనస్ సైతం ఇస్తున్నామని చెప్పారు. రేషన్ కార్డు అంటే పేద వారి ఆత్మగౌరవం.. గుర్తింపు అని ఈ సందర్భంగా ఆయన అభివర్ణించారు. పేదల ఆకలి తీర్చే ఆయుధమే రేషన్ కార్డు అని పేర్కొన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన ప్రాజెక్టుల వల్లే నేడు నల్గొండ జిల్లాకు నీళ్లు వస్తున్నాయని గుర్తు చేశారు. రైతులకు రూ.2 లక్షల రుణ మాఫీ చేస్తామని చెప్పామని.. ఈ హామీని తమ ప్రభుత్వం చేసి చూపించిందన్నారు. అయితే తమ ప్రభుత్వం రైతు భరోసా

మిగతా 2లో

# అక్రమ గంజాయి రవాణా, విక్రయంపై కొరడా

- నిందితులను అరెస్టు చేసిన నల్లగొండ టూ టౌన్ పోలీసులు
- కిలోన్నర గంజాయి, మూడు సెల్ ఫోన్లు స్వాధీనం
- వివరాలు వెల్లడించిన టూ టౌన్ సిఐ రాఘవరావు




**నల్లగొండ(క్రైమ్ మిర్రర్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మాదక ద్రవ్యాల నిర్మూలనలో భాగంగా, ప్రత్యేక స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తూ, జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఐపీఎస్ చొరవ తీసుకొని, నల్లగొండ జిల్లాను డ్రగ్స్ రహిత జిల్లాగా మార్చడం కొరకు అహర్నిశలు శ్రమిస్తున్నారు. ఈ నేపథ్యంలో మిషన్ పరివర్తన్ అనే కార్యక్రమం ద్వారా, మాదకద్రవాలకు అలవాటు

మిగతా 2లో

# ప్రాణం తీసిన బెట్టింగ్ యాప్‌లు, అప్పులు

దుండిగల్, జూలై 14: బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి, అప్పుల పాలైన ఓ బీటెక్ విద్యార్థి అవి తీర్చే మార్గం లేకపోవడంతో ఉరేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా, కాటారం మండల కేంద్రానికి చెందిన రైతు తోటపల్లి తిరుపతి కొడుకు రమాకాంత్ (20), నగర శివారు మైసమ్మగూడలోని మల్లారెడ్డి యూనివర్సిటీలో బీటెక్ (డేటా సైన్స్) ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. పక్కనే ఉన్న బహదూర్ పల్లి లోని ఇందిరమ్మ ఇండ్లలో ఓ గదిని అద్దెకు తీసుకొని నివాసం ఉంటున్నా డు. అయితే రమాకాంత్ బెట్టింగ్ యాప్‌ల మోజులో పడి పెద్ద మొత్తంలో డబ్బులు పోగొట్టుకున్నాడు. వాటిని తీర్చేందుకు స్నేహితులు, తెలిసిన వారి వద్ద అప్పులు చేశాడు. ఈ నేపథ్యంలో తాను బెట్టింగ్ యాప్‌ల్లో పెద్ద మొత్తంలో డబ్బులు మోసపోవడంతో తెలిసిన వారి వద్ద అప్పులు చేసినట్లు తల్లిదండ్రులకు చెప్పడంతో నెల క్రితం జ్ఞానేశ్వర్ అనే వ్యక్తికి రూ.34 వేలు చెల్లించారు. అయితే తనకు మూడు నెలల మిత్తి డబ్బులు రావాలని జ్ఞానేశ్వర్ రమాకాంత్‌పై ఒత్తిడి పెంచుతుండగా, మరో స్నేహితుడికి రూ.10 వేలు ఇవ్వాల్సి ఉండడంతో రమాకాంత్ సెల్‌ఫోన్ తీసుకెళ్లాడు.

# ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి

**పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి...!**



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** 2025 పీ ఆర్ టీ యు సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని గొల్లపల్లి మండలం చిల్వాకోడూరు ఉన్నత పాఠశాలలో ప్రారంభించిన పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి యాల్ల అమర్ నాథ్ రెడ్డి. ఈ సందర్భంగా పీ ఆర్ టీ యు జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్ నాథ్ రెడ్డి మాట్లాడుతూ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీ ఆర్ టీ యు సంఘం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని తెలియజేశారు. భవిష్యత్తులో అన్ని రకాల జీపీఎఫ్, సరెండర్ , టి ఎస్ జి ఎల్ ఐ. పెండింగ్ బిల్లులు చెల్లించడానికి సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాతినిధ్యం చేసిందన్నారు. అన్ని కార్పొరేట్ హాస్పిటల్లో హెల్త్ కార్డులు వర్తించేటట్లు త్వరలో ఉత్తర్వులు విడుదలవుతాయని అన్నారు. 2024 సంవత్సరం నవంబర్ నెలలో నిర్వహించిన సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెమ్యునరేషన్ విడుదల చేయడానికి రాష్ట్ర ప్రభుత్వానికి సంఘం ప్రాతినిధ్య%ాా% చేసిందన్నారు . 2024 డీఎస్సీ ఉపాధ్యాయులకు అక్టోబర్ 10వ తేదీ నుంచి వేతనాలు చెల్లించే విధంగా ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో పీ ఆర్ టీ యు సంఘ ప్రాతినిధ్యం మేరకు ఉత్తర్వులు విడుదల కావడం జరిగిందన్నారు . ఉపాధ్యాయుల వర్క్ అడ్జస్ట్మెంట్ కు సంబంధించిన ఉత్తర్వులు ప్రభుత్వ నిబంధన మేరకు జీవో.25,11 లకు అనుగుణంగా సర్దుబాటు చేయాల్సిందిగా ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి గారి ఆధ్వర్యంలో రాష్ట్ర సంఘం పాఠశాల విద్యా సంచాలకులకు ప్రాతినిధ్య చేసిందన్నారు. బదిలీలతో కూడిన పదోన్నతులకు పీ ఆర్ టీ యు సంఘం కట్టుబడి ఉందని త్వరలోనే ఉత్తర్వులు విడుదల చేయడానికి రాష్ట్ర సంఘం కృషి చేస్తుందన్నారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు ద్వారా వేతనాలు అందించాలి. కేజీబీవీ టీచర్లకు ఆప్షనల్ హాలిడేస్ వాడుకునేలా ఉత్తర్వులు ఇవ్వాలి అని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పీ ఆర్ టీ యు గొల్లపల్లి మండల అధ్యక్షులు రాయి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దేవేందర్., రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు చెన్న కరుణాకర్, సంధి శ్రీనివాస్ రెడ్డి, అయిల్నేని రత్నాకర్ రావు, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు ప్రశాంతి, జిల్లా కార్యదర్శి నరేందర్ లక్ష్మణ్ సత్యనారాయణ పాల్గొన్నారు.

# ప్రతి పేదవాడికి రేషన్ కార్డు... ఆకలి తీర్చే గొప్ప ఆయుధం

(మొదటి పేజీ తరువాయి)

ఎగ్గొట్టిందంటూ దుష్ప్రచారం చేశారని ప్రతిపక్షాలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. కానీ కేవలం తొమ్మిది రోజుల్లోనే రైతులకు రైతు భరోసా నగదు అందించామన్నారు. ధాన్యం ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని తెలిపారు. 18 నెలల్లో మహాలక్ష్మీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టి మహిళల ఉచిత బస్సు ప్రయాణానికి రూ. 6, 500 కోట్లు ఖర్చు అయిందని వివరించారు. తమ ప్రభుత్వం కొలువు తీరి రెండేళ్లు పూర్తయ్యే సరికి 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. కేసీఆర్ కట్టిన కాళేశ్వరం.. ఆయన హయాంలోనే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. కూలేశ్వరం ప్రాజెక్టు దగ్గరే వారిని ఉరి తీసినా తప్పు లేదన్నారు. ప్రాజెక్టులపై చర్చకు సిద్ధమా? అంటూ బీఆర్ఎస్ నేతలకు ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు.

**మాజీ మంత్రి జగదీష్‌రెడ్డికి సీఎం రేవంత్‌రెడ్డి కౌంటర్**

మూడు అడుగులున్న స్థానిక నేత ఎగిరెగిరి పడుతున్నారని ఎద్దేవా చేశారు. పదేళ్లు అవకాశం ఇచ్చినా తుంగతుర్తికి నీళ్లు ఎందుకు తేలేదంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని సీఎం సూటిగా ప్రశ్నించారు. తుంగతుర్తికి నీరు తేవడమంటే.. గ్లాస్‌లో సోడా పోసినట్లు కాదంటూ బీఆర్ఎస్ నేతకు ఈ సందర్భంగా చురకలంటించారు. దొర ముందు చేతులు కట్టుకుని గ్లాస్‌లో సోడా పోయడమే నీకు తెలుసంటూ మాజీ మంత్రి జగదీష్ రెడ్డిపై మండిపడ్డారు. సొంత మండలానికి ఎమ్మార్వో, ఎంపీడీవో ఆఫీస్‌లే కాదు.. పోలీస్ స్టేషన్ సైతం తెచ్చుకోలేని ఘనత బీఆర్ఎస్ నేతలదంటూ వ్యంగ్యంగా అన్నారు. పోరాట యోధులను అందించిన గడ్డ నల్గొండ అని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి అభివర్ణించారు. నాడు గంజికి లేని మూడు అడుగుల నాయకుడు.. నేడు బెంజి కార్లలో తిరుగుతున్నారంటూ జగదీశ్వర్ రెడ్డిపై వ్యంగ్య బాణాన్ని సీఎం రేవంత్ రెడ్డి సంధించారు. తెలంగాణలో కొత్తగా 3. 58 లక్షల రేషన్ కార్డుల పంపిణీ పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. కొత్త రేషన్ కార్డుల ద్వారా 11.3 లక్షల మందికి లబ్ది చేకూరతుందన్నారు. తెలంగాణలో మొత్తం 95. 56 లక్షల మంది రేషన్ కార్డులు అందుకున్నారని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి తెలియజేశారు.

## అక్రమ గంజాయి రవాణా, విక్రయంపై కొరడా

పడిన అనేక మందికి కౌన్సిలింగ్ నిర్వహించి, వారిలో మార్పు తీసుకువస్తూ వారి జీవితాలలో వెలుగులు పంచే విధంగా చర్యలు తీసుకుంటున్న విషయం అందరికి విధితమే. దీనిలో భాగంగా జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మాదకద్రవ్యాల క్రయ, విక్రయాలపై ప్రత్యేక నిఘా పెట్టి నమ్మదగిన సమాచారం మేరకు, నల్లగొండ పట్టణంలో గత కొంతకాలం నుండి హైదరాబాద్ లోని, ధూల్ పేట నుండి నల్లగొండకు గంజాయిని అక్రమంగా, రవాణా చేస్తూ వారు గంజాయి సేవిస్తూ, విక్రయిస్తున్న ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసి, వారి వద్ద నుండి సుమారు ఒక కిలోన్నర గంజాయిని టూ టౌన్ పోలీసులు స్వాధీనపరుచుకున్నారు. నల్లగొండ టూ టౌన్ సిఐ రాఘవరావు నిందితుల వివరాలను వెల్లడించారు. ఈ కేసులో ఏ1 పెరిక కరణ్ జయరాజ్, ఏ2 యెల్లెంల శివ శంకర్,ఏ3 పెద్దమాము వీరస్వామిలపై కేసు నమోదు చేసినట్లు వివరించారు. ఇందులో పెరిక కరణ్ జయరాజ్ నల్లగొండ నందు గతకొద్ది సంవత్సరములుగా, రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారంలో భాగంగా ఏ2 అయిన యెల్లెంల శివ శంకర్, ఏ3 పెద్దమాము వీరస్వామితో పరిచయం ఏర్పడి, అది స్నేహంగా ఏర్పడింది. వీరు గత రెండు సంవత్సరాలుగా గంజాయి, త్రాగుడుకు అలవాటుపడి హైదరాబాద్ లోని ధూల్ పేటలో గంజాయి కొనుగోలు చేసి త్రాగేవారు. వీరు సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో, గత ఆరు నెలలుగా పెరిక కరణ్ జయరాజ్ డబ్బులు పెట్టుబడి పెట్టగా, యెల్లెంల శివశంకర్ ను హైదరాబాద్ కు పంపగా, అతడు ధూల్ పేటలోని గుర్తు తెలియని వ్యక్తుల నుండి గంజాయిని ఒక కిలోకు పదివేల రూపాయల చొప్పున కొనుగోలుచేసి రాగా, వీరు ముగ్గురు కలిసి అట్టి గంజాయిని చిన్న పాకెట్లుగా, తయారీ చేసి నల్లగొండలో గంజాయి తాగే వ్యక్తులకు ఒక్క ప్యాకెట్ 500 రూపాయల చొప్పున అమ్మేవారు. వీరి వలన నల్లగొండ పట్టణంలో యువత పెడదారిన పడి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. సోమవారం ఉదయం వీరు ముగ్గురు కలిసి అట్టి గంజాయిని చిన్న పాకెట్లుగా తయారు చేస్తుండగా, పోలీసులకు వచ్చిన నమ్మదగిన సమాచారం మేరకు, టూ టౌన్ పోలీసులు అరెస్టు చేసి, వారి వద్ద నుండి కిలోన్నర గంజాయి, 3 సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్ కు తరలించారు. ఇట్టి కేసును నల్గొండ డీఎస్పీ శివరాంరెడ్డి పర్యవేక్షణలో, నల్గొండ టూ టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్.రాఘవ రావు ఆధ్వర్యంలో, నేరస్థులను పట్టుబడి చేసిన నల్గొండ టూ టౌన్ ఎస్ఐ వై.సైదులు, వారి సిబ్బంది పాయిలి రాజు, బాలకోటిలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అభినందించారు.



# కాంట్రిబ్యూషన్ పెన్షన్ స్కీంను రద్దు చేయాలి..

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి:** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ నాంపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా ఉపాధ్యక్షులు శేఖర్ రెడ్డి, జిల్లా కుటుంబ సంక్షేమ నిధి జిల్లా కన్వీనర్, జిల్లా కార్యదర్శి గేర నరసింహా సారథ్యంలో టి ఎస్ యు టి ఎఫ్ నాంపల్లి మండల సభ్యత్వ, జనరల్ ఫండ్ క్యాంపెనింగ్ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధ్యయనం అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో హక్కులు బాధ్యతలు రెండు నేత్రాలుగా టీఎస్ యుటిఎఫ్ పనిచేస్తుందని ఉపాధ్యాయుల యొక్క సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అక్రమ డిప్టేషన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుందని, ఉపాధ్యాయుల పాలిటి శాపంగా మారిన కాంట్రిబ్యూషన్ పెన్షన్ (సి.పి.ఎస్ స్కీమ్) రద్దుచేసి పాత పెన్షన్ వర్తింపజేయాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్య ను పెంచడం కోసం ఉపాధ్యాయులు అహర్నిశలు కృషి చేయాలని వారన్నారు. కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలానికి సంబంధించిన జీతం వెంటనే చెల్లించాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 కింద జీతాలు చెల్లించాలని, కారుణ్య నియామకాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని, ఆగిపోయిన ప్రమోషన్ల ప్రక్రియను వెంటనే ప్రారంభించాలని, ప్రమోషన్లలో పారదర్శకత పాటించాలని, ఉపాధ్యాయులకు రావలసి పెండింగ్ డి ఎ లను, ఈ కుబేర్లో పెండింగ్లో ఉన్న బిల్లులు అన్నిటిని తక్షణమే మంజూరు మంజూరు చేసి వెంటనే (పిఆర్.సి) ని అమలు చేసి సకాలంలో మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమ వారం మండలంలోని ఆదర్శ పాఠశాల పెద్దాపురం, నాంపల్లి, దామెర, గట్ల మల్లేపల్లి, మహ్మదాపురం, గానుగుపల్లి, పెద్దాపురం, నేరెళ్లపల్లి, తుంగపాడు, తిరుమలగిరి, కేతేపల్లి వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయులకు యుటిఎఫ్ సభ్యత్వం ఇవ్వడం జరిగింది. కార్యక్రమంలో మండల అధ్యక్షులు జింకల సత్యనారాయణ, ప్రధాన కార్యదర్శి కస్పరాజు వెంకన్న, ఉపాధ్యక్షులు కృష్ణవేణి, కోశాధికారి శ్రవణ్ కుమార్, ఎఫ్. డబ్ల్యు.ఎఫ్ కన్వీనర్ యాదయ్య, సీనియర్ నాయకులు లక్ష్మణ్ మోడల్ స్కూల్ జిల్లా బాధ్యులు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పోటీతోనే విజయం సాధ్యం

**మిర్యాలగూడ, జూలై 14 (క్రైమ్ మిర్రర్):** విద్యార్థులు పరస్పరం పోటీపడి విజ్ఞానాన్ని పంచుకుంటే మాత్రమే, వారు లక్ష్యాలను చేరుకోగలరని కేఎన్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ మల్లిరెడ్డి బీమార్జున రెడ్డి తెలిపారు. సోమవారం కళాశాలలో ప్రథమ సంవత్సరం విద్యార్థులకు నిర్వహించిన అవగాహన సదస్సులో అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడారు. విద్యార్థులకు నూతన భవనం, ఆధునిక పరికరాలతో కూడిన కంప్యూటర్ ల్యాబ్ వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని, వీటిని సమర్థవంతంగా వినియోగించుకుని విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని పిలుపు నిచ్చారు. "స్వీయ క్రమశిక్షణ ద్వారానే విజయం సాధ్యం. ప్రతి ఒక్కరు బాధ్యతతో ప్రవర్తించాలి" అని ఆయన సూచించారు.కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయాధికారి శివకృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక బాధ్యత కలిగి ఉండాలని, ఎన్సిసి ఆఫీసర్ నరేష్ దేశ రక్షణలో యువత కీలక పాత్ర పోషించాలని స్పష్టం చేశారు. ఐక్యూఏసి సమన్వయకర్త నాగరాజు మాట్లాడుతూ కళాశాలకు అందిన వసతులను వినియోగించినప్పుడే విద్యార్థులు నేటి పోటీ ప్రపంచంలో మెరుగైన స్థాయికి చేరుతారని పేర్కొన్నారు.

# పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది

**కోదాడ జులై 14 ( క్రైమ్ మిర్రర్ ):** కోదాడ: ప్రభుత్వ బాలికల పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిది అని కోదాడ మండల విద్యాధికారి ఎండి సలీమ్ షరీఫ్అన్నారు సోమవారం పట్టణంలోని స్థానిక ప్రభుత్వ ప్రాథమిక బాలికల ఉన్నత పాఠశాల ఆవరణలో దాతలకు సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కోదాడ మండల విద్యాధికారి సలీం షరీఫ్ మాజీ వార్డు కౌన్సిలర్ గుండెల సూర్యనారాయణ యాదవ్ దాతలు పిడతల శంకర్ పాల్గొన్నారు ఈ సన్మాన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పాలడుగు వరమ్మ ,మండల విద్యాధికారిని దాతలను సాలువలతో పూల బకేలతో ఘనంగా సన్మానించారు ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధిలో దాతల సహకారం మరువలేనిదని అలాగే ప్రభుత్వం కల్పిస్తున్న కంప్యూటర్ విద్య ఉచిత విద్య పాఠ్యపుస్తకాలు ఏకరూప దుస్తులు మధ్యాహ్నం భోజనం లాంటి అవకాశాలను కల్పిస్తున్నారని దీనిని విద్యార్థుల సద్వినియోగం చేసుకొని కష్టపడి చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాల అధిరోహించాలని తెలిపారు అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వరమ్మ, మాట్లాడుతూ పాఠశాలకు కావలసిన మౌలిక వసతులు దాతల సహకారంతో పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు పాఠశాల అభివృద్ధిలో ఎంఈఓ



గారి సహకారం ఉపాధ్యాయుల సహకారం మరువలేనిదని తెలిపారు దాతలు పిడతల శంకర్ దండాల శ్రీనివాస్ రెడ్డి విద్యార్థులకు డైరీలు, బెల్టులు ఐడి కార్డులు అందజేశారు అలాగే మాజీ వార్డు కౌన్సిలర్ సూర్యనారాయణ పాఠశాలకు మైక్ సౌండ్ సిస్టం ని కుర్చీలు అందజేశారని కోదాడ గ్రామానికి చెందిన పిడతల శ్రీను పాఠశాలకు టేబుల్ కుర్చీలు అందజేశారనందుకు వారికి కృతజ్ఞతలు తెలియజేశారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు సిహెచ్ గంగాభవాని, ఎం స్వరూప, వి కవిత ,బి సుజాత ,కే పరంజ్యోతి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# 2 సంవత్సరంలో మునుగోడు సస్య శ్యామలం

**డీసీసీ కార్యదర్శి ఏపూరి సతీష్.**

**సంస్థాన్ నారాయణపురం, జూలై 14(క్రైమ్ మిర్రర్):** చర్లగూడెం రిజర్వాయర్ నుండి నారాయణపురం,చౌటుప్పల,మండల ప్రాంతం లో రైతంగానికి సాగు నీళ్లు అందించేందుకు మునుగోడు శాసన సభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డీ ఇంజనీర్ బృందం, శాఖలా అధికారులచే నిరంతరం అహర్నిశలు కృషి చేస్తున్నారని రాచకొండ జల సాధన కమిటీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏపూరి సతీష్ అన్నారు. శివన్నగూడెం నారాయణపురం, చౌటుప్పల,లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపురం మండలం వావిల్లపల్లి పరిధిలో ని గోసుగుండు అటవీ ప్రాంతంలో ఒకటిన్నర టీఎంసీ ల కేపాసిటీ సామర్థ్యం గల రిజర్వాయర్ ను నిర్మించి అక్కడి నుండి చౌటుప్పల్ మండల పరిధిలో ని దేవాలమ్మా నాగారం సమీపంలో 4 టీఎంసీ కాపాసిటి సామర్థ్యం గల మరో రిజర్వాయర్ ను నిర్మించి దాదాపు 65000 ఎకరాలకు పైగా సాగు నీళ్లు అందించవచ్చని, ఈ రిజర్వాయర్ ల కింద ఉన్నా లింక్ చెరువులను నింపి వందల ఎకరాలలో భూగర్భ జలాలు అభిరిద్దిలోకి వస్తాయని అన్నారు. గత రెండు రోజుల క్రితం ఇంద్రాసేన రెడ్డి నేతృత్వంలో రిటైర్ ఇంజనీర్ల బృందం గోసుగుండు ప్రాంతం లో పర్యటించి 1200 కోట్ల రూపాయలు అంచనా వేసి ప్రభుత్వానికి నివేదక పంపడం జరిగిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి లు కూడా శాఖ పరమైన అనుమతులు ఇవ్వడం



జరిగిందనారు.కొద్దీ రోజులోనే డిపిఆర్ కోసం అధికారుల బృందం సర్వే పనులు మొదలు పెట్టె అవకాశం ఉందన్నారు. వచ్చే 2 యేండ్ల కాలంలో ఈ ప్రాంతాల్లో బీడు భూములను సాగులోకి వచ్చే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికే పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా ఎదుల రిజర్వాయర్ నుండి చర్లగూడెం రిజర్వాయకు కృష్ణా నీళ్లు మల్లించడానికి 1800 కోట్ల రూపాయలతో ఎమ్మెల్యే రాజన్న కృషితో ప్రభుత్వ పరంగా అనుమతులు వచ్చాయని, పనులు కూడా ముమ్మరంగా జరుగుతున్నాయని అన్నారు. మునుగోడు నియోజక ప్రాంతం కరువు సమస్యకు పరిష్కారం దిశగా అడుగులు వేస్తున్న కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి కి రైతుల పక్షాన ధన్యవాదములు తెలుపుతున్నామని అన్నారు.

# సొంతింటి కలను నెరవేర్చడనే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం : కప్పాటి పాండురంగా రెడ్డి

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా బాచుపల్లిలో లబ్ధిదారుల ఇందిరమ్మ ఇల్లు నిర్మాణాని రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగా రెడ్డి ఇందిరమ్మ కమిటీ సభ్యులుతో కలసి ముగ్గుపోయించి భూమి పూజ చేసారు. ఈ సందర్భంగా పాండురంగా రెడ్డి మాట్లాడుతూ పేదలకు సొంతిల్లు నిర్మించుకోవడం అనేది జీవితంలో చాలా పెద్ద కలఅని, పేదలకు, గూడు లేనివారికి సొంతింటి కలను నిజం చేయడానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇళ్లు బాచుపల్లి గ్రామానికి ఇప్పటివరకూ 35 ఇళ్ళు మంజూరు అయ్యావని, మంజూరు అయిన వాటికి ప్రొసీడింగ్ ఇవ్వడం జరిగింది అందులో 30 ఇండ్లు వరకు నిర్మాణం మొదలు పెట్టడం జరిగిందని అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారం రాకమునుపు ఎన్నికల్లో ప్రతి పేదవాడికి రెండు పడకల గది నిర్మించి ఇస్తామని



చెప్పి గత పది సంవత్సరాలలో మండలం ఏ ఒక్కరికి మచ్చుకకైనా కెసిఆర్ చెప్పినట్టుగా కాని ప్రభుత్వం ద్వారా రెండపడకల గది మంజూరు చేయలేదు ఇవ్వలేదని, కాని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీమేరకు ప్రతి పేదవాడికి పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసిందని పాండురంగా రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు చేవులపల్లి కృష్ణ, ఉపాధ్యక్షుడు యాలాల రాఘవేందర్, ఇందిరమ్మ కమిటీ అధ్యక్షుడు మలగల విజయ్, సభ్యులు అనేగౌని నవీన్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పగడాల సుధాకర్, ఎస్సీ సెల్ అధ్యక్షుడు కత్తుల శ్రీశైలం, మైనార్టీ సెల్ అధ్యక్షుడు జంగిర్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కటం దేవేందర్ గౌడ్, పగడాల భాస్కర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మద్దెల శ్రీశైలం మరియు గ్రామ పెద్దలు సిరిగిరి కిరణ్ కుమార్ చారి, కుమారి శ్రీనివాస్ పాల్గొనడం జరిగింది.



# ఘనంగా ఫలహారం బండి ఉత్సవం

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** ఆషాఢ మాస బోనాల సందర్భంగా బడంగ్‌పేట్ మున్సిపాలిటీ పరిధిలోని బాలాపూర్‌లోని సాయి నగర్‌లో భాను, సన్నీ ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన తోటల ఊరేగింపు మరియు ఫలహారం బండి ఉత్సవం భక్తి శ్రద్ధలతో నిర్వహించడం జరిగింది. ఈ ఉత్సవంలో టీపీసీసీ కార్యదర్శి, కంటెస్టెడ్ ఎమ్మెల్యే యేలిమేటి అమరేందర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భక్తులకు అభివాదం పలికి ఉత్సవాన్ని నిర్వహించిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో బాను ప్రసాద్, సన్నీ, రాజు, రాజేష్ ఠాకూర్, వినయ్, రాహుల్ పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న వ్యాఖ్యలు సరికాదు జిల్లా కన్వీనర్ బంగారు దీపక్...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్):** బీసీల రిజర్వేషన్ల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై చింతపండు నవీన్ అలియాస్ (తీన్మార్ మల్లన్న) చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని అంబేద్కర్ సంఘం జిల్లా కన్వీనర్ బంగారు దీపక్ అన్నారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తామని ఇచ్చిన హామీని నెరవేర్చడం కోసం కల్వకుంట్ల కవిత తెలంగాణలోని జిల్లాలలో బీసీసదస్సులు, ధర్నాలు, దీక్షలు చేపడుతూ, ఢిల్లీలో కూడా మీడియా సమావేశం ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చినా సందర్భంగానే రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సమావేశంలో 42 శాతం రిజర్వేషన్ లకు కట్టుబడి ఉన్నాం అని చెప్పి ఆర్డినెన్స్ కు ఆమోదం తెలిపారని అన్నారు. ఈ సందర్భం గా జాగృతి ఆధ్వర్యంలో సంబరాలు చేసుకుంటే ఆ సంబరాలను పురస్కరించుకొని తీన్మార్ మల్లన్న ఎమ్మెల్సీగా, ఒక జర్నలిస్టుగా ఉంటూ ఎమ్మెల్సీ కవితపై అనుచిత వ్యాఖ్యలు చేసి మహిళలను కించపరిచే విధంగా మాట్లాడినందుకు ఎమ్మెల్సీ కవిత, తెలంగాణ మహిళ లోకానికి క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.



# ఫోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** మైనర్ అమ్మాయికి మయా మాటలతో ఆమెను పలుమార్లు శారీరకంగా అనుభవించి, గర్భవతిని చేసి, ఆమె ఆత్మహత్య చేసుకొనుటకు కారణం అయిన నిందితునికి జీవిత కారగార శిక్షతో పాటు పదివేల రూపాయల జరిమానా విధించడం జరిగింది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం 2019 సంవత్సరంలో నల్లగొండ జిల్లా వెంకటాద్రిపాలెం కు చెందిన శివరాత్రి మల్లేష్ వయస్సు 40 ఒక మైనర్ అమ్మాయికి మయా మాటలతో ఆమెను పలుమార్లు శారీరకంగా అనుభవించి, గర్భవతిని చేసి, ఆమె ఆత్మహత్య చేసుకొనుటకు కారణం అయిన నిందితునిపై కేసు నమోదు చేసి, రిమాండ్ కి తరలించటం జరిగిందని ఈ కేసులో భాగంగా సంబందిత జడ్జి పద్మావతి స్పెషల్ పోక్స్ కోర్టు ద్వారా విచారించి, నిందితుడు అయిన శివరాత్రి మల్లేష్ కు జీవిత ఖైదుతో పాటు 10000 రూపాయల జరిమానాను విధించడంతోపాటు, ప్రభుత్వము నుండి చనిపోయిన మహిళ తండ్రికి 200000 రూపాయలు పరిహారం చెల్లించాలని ఆదేశాలు ఇవ్వటం జరిగింది.

## భవన నిర్మాణ కార్మికులకు రావలసిన వేత్తనం ఇప్పించిన బిఆర్ టీయు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి



**కూకట్ పల్లి, జులై 14 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని గచ్చిబౌలి ఏరియా ఇంద్ర నగర్ లో గత కొన్ని రోజుల నుంచి భవన నిర్మాణ కార్మికులు, బిల్డింగ్ మేస్త్రి సురేష్ దగ్గర కార్మికులు సత్తి, బోలు, చోటు, అనే కార్మికులు గత కొన్ని సంవత్సరాల నుంచి భవన నిర్మాణ పనులు చేసేవారు. కొన్ని అనివార్య కారణాలవల్ల భవన నిర్మాణం మేస్త్రి సురేష్ ఆ ముగ్గురు కార్మికులకు ఈ సంవత్సరం మార్చ్ నెల రావలసిన వేతనం మొత్తం (ఒక లక్ష డేబై) వేలు 1,70,000/-వేల రూపాయలు రావాల్సి ఉండగా అవి ఇవ్వకపో వడంతో పలుమార్లు భవన నిర్మాణ మేస్త్రి సురేష్ ని ఎన్నిసార్లు అడిగినా ఈ ముగ్గురి కార్మికుల పట్ల నిర్లక్ష్యం వహిస్తూ వాళ్లను ఏదో రకంగా ఇబ్బంది పెడుతూ పట్టించుకోక పోవడంతో, అడిగి విసుగు చెందిన కార్మికులు సత్తి, బోలు, చోటు, ఆ ముగ్గురు కార్మికులకు ఏం చేయాలో అర్థం కాక ఎవరైతే కార్మికులకు న్యాయం చేస్తారని తోటి భవన నిర్మాణ కార్మిక మిత్రుల ద్వారా తెలుసుకొని, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి గురించి తెలుసుకొని తన కార్యాలయం వద్దకు వచ్చి తనకు జరిగిన అన్యాయం గురించి వివరించారు. వెంటనే స్పందించిన కార్మిక నాయకుడు రవి భవన నిర్మాణ మేస్త్రి సురేష్ దగ్గరికి బయలుదేరి మేస్త్రి సురేష్ తో పలుమార్లు చర్చించి కార్మికులకు రావలసిన వేత్తనం మార్చ్ నెల (ఒక్కలక్ష డెబ్బై) వేల రూపాయలు. 1,70,000/- వేల రూపాయలు ఇప్పించారు. భవన నిర్మాణ కార్మికులు మాట్లాడుతూ మాకు న్యాయం చేసిన కార్మిక నాయకుడు రవి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ హాస్టల్‌లో బాలిక ఆత్మహత్య -సమగ్ర విచారణ కోరుతున్న బీసీ యువజన సంఘం

- **బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్**



**సంస్థాన్ నారాయణపురం, జులై 14(క్రైమ్ మిర్రర్) :** చౌటుప్పల్ మండలం తూప్రాన్ పేట్‌లోని మహాత్మా జ్యోతిరావు పూలే హాస్టల్లో ఐదో తరగతి చదువుతున్న విద్యార్థిని బిల్డింగ్ పైనుంచి దూకి ఆత్మహత్య చేసుకున్న ఘటన అత్యంత దురదృష్టకరం మరియు హృదయవిదారకంగా ఉంది. ఈ ఘటనపై బీసీ యువజన సంఘం తరఫున తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తున్నాం.బీసీ యువజన సంఘం మునుగోడు నియోజకవర్గ అధ్యక్షులు వీరమళ్ళ కార్తీక్ గౌడ్ ఇది నిర్వాహకుల నిర్లక్ష్యం, విద్యార్థుల భద్రతపై ప్రభుత్వ అధికారుల అవగాహన లోపాన్ని చూపిస్తోంది.

**బీసీ యువజన సంఘం డిమాండ్ చేస్తోంది:**

ఘటనపై పూర్ణ స్థాయిలో విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలి.దవిద్యార్థినికి న్యాయం జరగేలా తక్షణం చర్యలు తీసుకోవాలి. బాధిత బాలిక కుటుంబానికి కనీసం రూ. 25 లక్షల పరిహారం ఇవ్వాలి, ఒక కుటుంబ సభ్యుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలి. హాస్టల్ లో విద్యార్థుల భద్రతకు మానసిక ఆరోగ్య సహాయం, కౌన్సెలింగ్ ఏర్పాట్లను ప్రభుత్వం తక్షణం చేపట్టాలి. విద్యార్థుల ప్రాణాలు అధికారుల నిర్లక్ష్యానికీ బలి కావడం అసహనకరం. దీనికి వ్యతిరేకంగా బీసీ యువజన సంఘం ప్రతి స్థాయిలో పోరాడుతుంది అని అన్నారు

## తెలంగాణ సంస్కృతి, సంప్రదాయలకు అద్దం పట్టేలా బోనాలు

- **ఉజ్జయిని అమ్మవారి కటాక్షంతోనే తెలంగాణ సస్యశ్యామలంగా ఉంది**
- **టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

**కూకట్ పల్లి, జులై 14 (క్రైమ్ మిర్రర్) :** బోనాల ఉత్సవాలను పురస్కరించుకుని సికింద్రాబాద్ లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ఆషాడ మాసం బోనాల పండుగ సందర్భంగా భక్తిశ్రద్ధలతో టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి ప్రజలందరూ సుభిక్షంగా జీవించాలని, బోనాల పండుగను నగర ప్రజలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో, అష్టఐశ్వర్యాలతో వర్ధిలాల్లని మొక్కుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విశాల్ సుధాం, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అరుణ్ గౌడ్, బాల, ఆలయకమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## బహు జనగణమన పుస్తకా ఆవిష్కరణ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** సమాజాన్ని చైతన్య పరిచే ఆయుధం పుస్తకమని కొన్ని పుస్తకాలు సభ్యసమాజానికి మార్గదర్శకంగా ఉంటాయని అటువంటి మహోన్నత కవితా సంకలనం బహు జననగణమన అని బహుజన ఉద్యమకారులు అన్నారు. ప్రముఖ రచయిత జూలూరి గౌరీశంకర్ రచించిన దీర్ఘ కవిత సంపుటి బహు జనగణమన ను నిన్న రోడ్లు భవనాల అతిథి గృహం సమీపంలో పులే దంపతుల విగ్రాహాల వద్ద ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బహుజనులు సమిష్టిగా ఉంటు రాజ్యాధికారం సాధించే దిశగా పయనించాలని బహుజన బావ జాలవాప్తిలో జూలూరి పాత్ర అ నిర్వచనీయమని సామాజిక అసమానములు తొలగి మేమేంతో మాకంత వాటా అని బహుజనులు చైతన్య పరచడానికి ఈ పుస్తకం ఉపకరిస్తుందని వారన్నారు.ఈ కార్యక్రమంలో కూరపాటి రంగరాజు ములుక సురేష్ ఆంజనేయులు సంగమేశ్వరరావు గజేంద్రుల నాగేశ్వరరావు ముజీబ్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి పేదలకు ఓ వరం

**లబ్ధిదారునికి చెక్కును అందజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి**

**కుత్బుల్లాపూర్, జులై 14 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం (131) కుత్బుల్లాపూర్ డివిజన్ బాపు నగర్ వాసులు పరిపటి అజిత గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ని సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- ల ముఖ్యమంత్రి సహాయనిధి ( సీఎంఆర్ఎఫ్) ని మంజూరు చేయించి సోమవారం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బాపు నగర్ వాసులు పరిపటి అజిత కి - రూ 60,000/- ల సీఎంఆర్ఎఫ్ మంజూరి పత్రాన్ని (చెక్కు) అందజేశారు. అనంతరం హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పేద ప్రజల సంక్షేమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# పాపిరెడ్డి నగర్ లో డ్రైనేజీ సమస్యను వెంటనే పరిష్కరించాలి

**ఎమ్మెల్యేకు వెల్ఫేర్ సభ్యుల వినతి**




**కూకట్ పల్లి, జూలై 14 (క్రైమ్ మిర్రర్) :** శేరిలింగంపల్లి నియోజకవర్గం, కూకట్ పల్లి డివిజన్ పాపిరెడ్డి నగర్ లోని బి.బ్లాక్ రోడ్ నెంబర్ 01,02 లలో పొంగిపోరాలుతున్న భూగర్భ డ్రైనేజీ సమస్యను తక్షణమే పరిష్కరించాలంటూ సోమవారం వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊట్ల చంద్రారెడ్డి సమక్షంలో శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని కలిసి వినతి పత్రం అందిస్తూ విజ్ఞప్తి చేశారు. నూతన భూగర్భ డ్రైనేజీ ఏర్పాటు చేయడం ద్వారానే సమస్యకు పరిష్కారం లభిస్తుందని చంద్ర రెడ్డి ఎమ్మెల్యే కు వివరించారు. సమస్యను సంబంధిత విభాగం అధికారుల దృష్టికి తీసుకువెళ్లి తక్షణమే పరిష్కరించాలన్న ఆదేశాలను జారీ చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. కార్యక్రమంలో పాపిరెడ్డి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కోశాధికారి నరసింహులు ముదిరాజ్, ఆలయ కమిటీ చైర్మన్ పేర్ని ధర్మారావు, అధ్యక్షులు ఆడెపు ప్రభాకర్, నాయకులు లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండాల తాసిల్దార్ కార్యాలయంను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు



**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల కేంద్రంలోని తాసిల్దారి కార్యాలయాన్ని ఆకస్మికగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ హనుమంతురావు ఈ సందర్భంగా మాట్లాడుతూ భూభారతి దరఖాస్తులను క్షుణంగా పరిశీలించి సర్వేనెంబర్ ప్రకారం క్లుప్తంగా పరిశీలించి దరఖాస్తుదారులకు న్యాయం చేయాలని అన్నారు ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు అనంతరం భూభారతి దరఖాస్తులు ఆన్లైన్ ప్రక్రియపై ఆరాధిసి పెండింగ్లో ఉన్న మిగతా దరఖాస్తులను కూడా పూర్తి చేసి పతి లబ్ధిదారునికి న్యాయం జరిగే విధంగా కృషి చేస్తామని అన్నారు మండలంలో నిర్మాణం జరుగుతున్న ఇందిరమ్మ ఇళ్ల పై ఆరా తీశారు ప్రభుత్వ నిబంధన ప్రకారమే ఇంద్రమ్మ ఇండ్లు నిర్మించుకోవాలని ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా నిర్మించి లబ్ధిదారులు బిల్లు తీసుకోవాలని అన్నారు ఇండ్ల నిర్మాణం జరుపుకునే విధంగా సంబంధిత అధికారులు వారికి అందుబాటులో ఉండి ఇండ్ల నిర్మించుకునే విధంగా ఏర్పాటు చేయాలని ఆదేశాలు జారీ చేశారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో మాట్లాడుతూ ఇసుక సిమెంటు సీకు నాణ్యమైన రేట్లకు లభిస్తున్నాయా అని వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులకు ఇసుక పర్మిషన్ వెంటనే ఇవ్వాలని అన్నారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకునే లబ్ధిదారులు ఆర్థిక పరిస్థితులలో వెనుకబడినట్లయితే మహిళ సంఘాల ద్వారా లోన్ తీసుకొని కట్టుకోవాలని సూచించారు. భూభారతి రికార్డులను పరిశీలించి భూ సమస్యలను త్వరగా పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం చేపట్టిన కాల్వ భూములలో డబల్ కట్ అయిన భూములను కూడా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. సిమెంటు సీక్ వ్యాపారులతో మాట్లాడి రేట్ల తగ్గింపు చేసి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ హరికృష్ణ కార్యాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డా. మల్లు రవికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీ రంగం.



**కూకట్ పల్లి, జూలై 14 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ పార్టీలో నిబద్ధత కలిగిన నాయకుడు ప్రతి క్షణం ప్రజలకు అందుబాటులో ఉంటూ, ప్రజా సమస్యలు పరిష్కరించే మనసున్న డా. మల్లు రవి పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ సభ్యులు, టీపీసీసీ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్ డా. మల్లు రవి ఆయన నివాసానికి వెళ్లి టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి, పుష్ప గుచ్ఛాన్ని అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆ భగవంతుని దీవెనలు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు, అల్లాపూర్ డివిజన్ అధ్యక్షులు మొయినుద్దీన్, సుంకన్న తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడల్లో రాణించాలి.

**చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి**

**క్రైమ్ మిర్రర్ శంషాబాద్:** యువకులు క్రీడల్లో రాణించాలని చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండ విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. సోమవారం శంషాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని తుండుపల్లి గ్రామంలో బీజేవైఎం నాయకుడు శ్రీనివాస్ యాదవ్ ఏర్పాటుచేసిన క్రికెట్ లీగ్ ను మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ తో కలిసి ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ యువకులు దేహంగా ఉండి క్రీడల్లో రాణించాలని క్రీడల్లో రాణించినప్పుడు ఉద్యోగ అవకాశాలు మెరుగ్గా ఉంటాయని తెలిపారు. సమన్వయంతో రాణించి విజయం అందుకోవాలని ఆయన తెలిపారు. క్రికెట్ లో రాణించినప్పుడు ఫిట్నెస్ సరిగ్గా ఉంటుందని తెలిపారు. ప్రతి ఒక్క యువకుడు క్రీడల్లో రాణించాలని. తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాజేంద్రనగర్ నియోజకవర్గం ఇన్చార్జి తోకల శ్రీనివాస్ రెడ్డి,రాష్ట్ర నాయకులు ప్రేమ రాజు యాదవ్, మండల నాయకులు కొలను ప్రదీప్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు



# ఇంటి నుండి వెళ్లిపోయిన వివాహిత కుటుంబ సభ్యుల చెంతకు

**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్):** కుటుంబ వివాదాల కారణంగా ఇంట్లో ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయిన మహిళను పోలీసులు గుర్తించి కుటుంబ సభ్యులకు అప్పజెప్పిన ఘటన మీర్పేట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. మీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ నాగరాజు తెలిపిన వివరాలు ప్రకారం అల్మాస్గూడలోని వినాయక హిల్స్లో నివాసం ఉండే 22 సంవత్సరాల యువతి కుటుంబ వివాదాల కారణంగా గత సంవత్సరం ఆగస్టు 6న ఇంట్లో ఎవరికి చెప్పకుండా వెళ్లిపోవడం జరిగిందని యువతి భర్త ఫిర్యాదుతో కేసు దర్యాప్తులో భాగంగా స్నాప్ చాట్ ద్వారా ఈనెల 13న ముంబయిలో ఆమె ను గుర్తించి మీర్పేట్ పోలీస్ స్టేషన్ కు తీసుకోని వచ్చి ఆమెను తల్లిదండ్రులకు అప్పగించటం జరిగిందని ఇన్స్పెక్టర్ తెలిపారు.

# రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్కాలర్షిప్లను విడుదల చేయాలి

- తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట కమిటీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు బండి అజయ్



**కూకట్ పల్లి, జూలై 14 (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులకు స్కాలర్షిప్లను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ దళిత రిజర్వేషన్ పోరాట కమిటీ (గ్రేటర్ హైదరాబాద్, (కూకట్ పల్లి) అధ్యక్షుడు బండి అజయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కూకట్ పల్లిలో అంబేద్కర్ విగ్రహం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరంఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వం విద్యార్థులకు స్కాలర్షిప్పు ఇవ్వలేదని, వెంటనే కాంగ్రెస ప్రభుత్వం పేద ప్రజలకు స్కాలర్షిప్ లు ఇవ్వాలని, ఈ బిల్లు వెంటనే అసెంబ్లీలో తీర్మానం చేసి, పార్లమెంట్లో బిల్ పాస్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టేట్ ప్రెసిడెంట్ స్టీవెన్, జనరల్ సెక్రెటరీ సునీల్ తదితరులు పాల్గొన్నారు.

## ఆంజనేయ ఆలయ ప్రహరీ గోడ, దిమ్మె నిర్మాణ పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



**బాలానగర్, జూలై 14 (క్రైమ్ మిర్రర్) :** కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ లోని పురాతన శ్రీ ఆంజనేయస్వామి దేవాలయానికి కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తన సొంత నిధులతో నిర్మిస్తున్న ఆలయ నూతన ప్రహరీగోడ, ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠాపన కొరకు జరుగుతున్న దిమ్మె పనులను సోమవారం స్థానిక బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు సింగజోగి రామేశ్వర్ బీఆర్ఎస్ పార్టీ నాయకులు రంగంపేట్ శ్రీనివాస్ ముదిరాజ్, జె.ప్రేమ్ కుమార్, దిట్టకవి గౌతమ్, మొహమ్మద్ బాబా, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ జన సమితి ఖమ్మం నగర కమిటీ త్వరలో నియామకం



**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** తెలంగాణ జన సమితి ఖమ్మం నగర కమిటీ త్వరలో నియామకం చేపడతామని జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ తెలిపారు. నిన్న ఖమ్మంలో ఆయన మాట్లాడుతూ గత ఐదు నెలల క్రితం ఖమ్మం నగర తెలంగాణ జన సమితి అడహాక్ కమిటీని పార్టీ ప్రకటించింది. అప్పుడు ప్రకటించిన అధ్యక్షుడు కార్యదర్శులు పార్టీ కార్యక్రమాలు చేపట్టకుండా ఏకపక్షంగా వ్యవహరిస్తున్నందున రాష్ట్ర పార్టీ అధ్యక్షులు ప్రొఫెసర్ కోదండరాం ఆదేశాల మేరకు ఖమ్మం నగర కమిటీని మే 29 న కోదండరాం ఖమ్మం పర్యటన రోజు కమిటీని ప్రో.కోదండరాం ఆదేశానుసారం రద్దు చేయడం జరిగింది.ఖమ్మం నగరంలో తెలంగాణ జన సమితి పార్టీకి ఖమ్మం నగరంలో ఎలాంటి కమిటీలు లేవని టీజేఎస్ జిల్లా అధ్యక్షులు షేక్ సర్దార్ హుస్సేన్ ఓ ప్రకటనలో తెలిపారు. త్వరలోనే ఖమ్మం నగర టీజేఎస్ నూతన కమిటీ నిర్మాణం చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీజేఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిపల్లి రవి జిల్లా ఉపాధ్యక్షుడు భట్టు రాజేందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా క్రెడాయ్ అసోసియేషన్ అధ్యక్షులుగా బండి కిషోర్ ఏకగ్రీవం



**ఖమ్మం(క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** ఖమ్మం జిల్లా క్రెడాయ్ అధ్యక్షులు గా మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నికై హ్యాట్రిక్ సాధించిన బండి జయకిషోర్.హోటల్ యస్ పార్క్ నందు రాష్ట్ర కమిటీ జిల్లా కమిటీ తో ప్రమాణస్వీకారం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఇందులో బాగంగా ఖమ్మం పట్టణప్రముఖులు బ్యాంకు ఉన్నతా అధికారులు బిల్డర్ లు బండి కిషోర్ ని ఘనంగా సన్మానం చేసి పలువ్వురు వక్తలు కిషోర్ ని ప్రశంసించారు.న్యాయ శాస్త్రం లో పట్టభద్రుడైన కిషోర్ గడిచిన ఇరువైఐదు సంవత్సరాలుగా నిర్మాణరంగంలో సేవలు అందిస్తున్నారు. నాణ్యమైన కనస్ట్రక్షన్ తో పాటు విలువలతో కూడిన వ్యాపారం చేయాలని నిర్మాణ రంగంలో ఎంతో మార్పు కు శ్రీకారం చుట్టారు బండి కిషోర్. బిల్డర్స్ సమస్యలను పరిష్కరిస్తూ ఈ రంగంలో అనుబందంగా ఉన్న వృత్తులను వ్యాపార్సులను కార్మికరంగాన్ని ప్రోత్సాహిస్తు రాష్ట్రం లోనే ఖమ్మం జిల్లా క్రెడాయ్ ని ఉన్నత శిఖరాలకు తీసుకుని వెళ్ళడంలో బండి కిషోర్ పాత్ర ప్రశంసనీయం.ఖమ్మంలో ప్రాపర్టీ షోలు నిర్వహించి నిర్మాణరంగానికి ఒక వన్నెతీసుకొని వచ్చి ఖమ్మం పట్టణం ఖ్యాతి తెలంగాణ రాష్ట్రానికి చూపించి మన్ననలు పొందారు.అంతేకాదు ఇంటినిర్మాణంలో వ్యాపారం చేయడం ముఖ్యం కాదు సమాజసేవలో మేము సైతం ముందు ఉంటామనిని ఇటీవల మున్నేరు వరదల్లో ఖమ్మం తల్లడిలినప్పుడు తక్షణమే స్పందించి మొట్టమొదటి గా అసోసియేషన్ తమ వంతు సహాయంగా నీరు ఆహారం దుస్తులు వస్తువులు వంటసామగ్రి ప్రతీఒక్కరి బాదిత కుటుంబానికి అందజేసి తమ దాతృత్వాన్ని చాటుకొని జిల్లా మంత్రులుఉన్నత అధికారుల మన్ననలు ప్రశంసలు అందుకొంది ఖమ్మం జిల్లాక్రెడాయ్. దీనిలో భాగంగా నే బండి కిషోర్ సేవలను పరిగణనలోకి తీసుకుని తిరిగి మూడవసారి అధ్యక్షులు గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ప్రధాన కార్యదర్శి గా చెరుమిల్లి వెంకటేశ్వర రావు కోశాధికారి గా వేములపల్లి నగేష్ రాష్ట్ర జాయింట్ సెక్రటరీ గా పల్లెర్ల రమేష్ రాష్ట్ర యూత్ సెక్రటరీ గా కొదుమూరి ఉమేష్ జిల్లా కమిటీ ని ఎన్నుకొన్నారు. ఖమ్మం పట్టణ ప్రముఖ ఇంజనీర్ వ్యాల్యువర్ బోళ్ళ.ప్రభాకర్ రెడ్డి ఎల్ఐసి ఛీఫ్ లైఫ్ ఇన్సూరెన్స్ అడ్వైజర్ లోడిగ వెంకన్నయాదవ్ బండి కిషోర్ ను ఘనంగా సన్మానం చేశారు.ఈ కార్యక్రమం మొత్తాన్ని ఆర్య వైశ్య సంఘము ప్రముఖులు కొప్పునరేష్ జిల్లా కమిటీ ని ప్రమాణస్వీకారం చేయించారు.

# ఇంటింటికి వైద్య సర్వే

**బొల్లారంలో వైద్య శిబిరం**

**వాజేడు, జులై 14, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోని మొరుమూరు గ్రామపంచాయతీ పరిధిలోగల బొల్లారం గ్రామంలో ప్రగల్లపల్లి పల్లె దవాఖాన వైద్యాధికారి జ్ఞానస ఆధ్వర్యంలో ఇంటింటికి వైద్య సర్వే నిర్వహించి గ్రామంలో వైద్య శిబిరం ఏర్పాటుచేసి రోగులను పరీక్షించి మందులను పంపిణీ చేశారు. జ్వరం ఉన్నవారికి రక్తపూత నమూనాలను సేకరించి ఆర్డిటి నిర్ధారణ పరీక్షలను నిర్వహించారు. గ్రామంలో ఒక్కరికి మలేరియా నిర్ధారణ కావడంతో వాజేడు పీహెచ్ సి వైద్యాధికారి కొమరం మహేందర్ మలేరియా పాజిటివ్ ఉన్న రోగి ఇంటికి చేరుకొని రోగిని పరీక్షించి నిల్వ ఉన్న నీటిని పారబోయించి, పరిసరాలలోని మురికిగుంటలో టిమోపాస్ మందును చల్లించారు. అనంతరం వైద్య శిబిరంలో 42 మందికి వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. రక్తపోటు(బిపి) ఉన్న 14 మందికి నెలసరి మందులను అందజేశారు. ఈ నెలలో కాన్పుకు దగ్గరగా ఉన్న గర్భవతిని పరీక్షించి కాన్పు సమయంలో జాగ్రత్తగా ఉండాలని, వైద్య పరంగా ఏమైనా సమస్య ఉంటే ఆశా కార్యకర్తకు తెలపాలని, సమయానికి ఆహారం తీసుకోవాలని సూచించారు. అనంతరం వైద్యాధికారి కొమరం మహేందర్ మాట్లాడుతూ గ్రామస్తులు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని, ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలని, దోమతెరలను తప్పకుండా వాడాలని గ్రామస్తులకు తెలిపారు. అలాగే వైద్య సిబ్బంది దోమ లార్వాను గుర్తించి తొట్లలోని నీటిని పారబోయాలని, నీటి నిలువలు లేకుండా చూసుకోవాలని, గ్రామంలో ప్రతి ఇంటిని సర్వే చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ కోటిరెడ్డి, ఏఎన్ఎంలు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి టీచర్లు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.





తెలంగాణ కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ కమిటీ చైర్మన్, నాగర కర్నూల్ ఎంపీ డా.మల్లు రవి ని మర్యాదపూర్వకంగా కలిసి వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మాజీ మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి (బాలాపూర్ క్రైమ్ మిర్రర్)

## అనాథ పిల్లలకు ఆసరా అందించిన ఉద్యోగులు



**నూతనకల్(క్రైమ్ మిర్రర్) :** మండల పరిధిలోని చిల్పకుంట్లకు చెందిన పంతం సవీన్, మహేష్, శ్రావణిల తండ్రి పరశరాములు 10 సంవత్సరాల క్రితం చనిపోగా , తల్లి సుభద్ర ఇటీవల అనారోగ్యంతో మరణించారు.దీనితో అనాధగా మారిన ముగ్గురు పిల్లల దీనస్థితి తెలుసుకున్న చిల్పకుంట్ల గ్రామానికి చెందిన ఉద్యోగులు బత్తుల అంజయ్య, పంతం రాంబాబు ల తో ఇంజనీర్ రవి మొత్తం 16 వేల రూపాయలను సోమవారం పిల్లలకు అందజేశారు. దీంతో పిల్లల సంరక్షకులు పంతం నగేష్, సునీత లు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బొజ్జ మల్లయ్య, బత్తుల ఉపేందర్, తిరుమలేష్, యాకయ్య, వీరస్వామి తదితరులు ఉన్నారు.

# కరెంట్ షాక్ తో వ్యక్తి మృతి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో నివాసముంటున్న జంగా లక్ష్మారెడ్డి వయస్సు: 43 సంవత్సరాలు, రాంకీ రియల్ ఎస్టేట్ నందు సూపర్వైజర్గా విధులు నిర్వహిస్తున్నాడు కిరాయి ఇంట్లో బట్టలు ఆరేస్తున్న సమయంలో జీ వైరు కు కరెంటు వచ్చి షాక్ తో చనిపోయాడు అతని తల్లి జంగా సుబ్బమ్మ ఫిర్యాదు మేరకు చిట్యాల పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై మామిడి రవికుమార్ తెలిపారు

## కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో పిల్లలకు పలకలు పంపిణీ

**వాజేడు, జులై 14, (క్రైమ్ మిర్రర్ న్యూస్):** ములుగు జిల్లా వాజేడు మండలంలోగల ములకనపల్లి, శ్రీరాంనగర్ గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాల పిల్లలకు కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ డైరెక్టర్ లూర్దు రాజు ఆదేశాల మేరకు కాఫెడ్ సంస్థ వాజేడు మండల కోఆర్డినేటర్ గొంది కామేష్ ఆధ్వర్యంలో పిల్లలకు పలకలను, బలపాలను సోమవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాఫెడ్ సంస్థ యానిమేటర్ పొడెం స్వరూప, అంగన్వాడి టీచర్ కోడె ప్రమీల, పిల్లలు, పాల్గొన్నారు.





## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి చిలుక మధుసూదన్ రెడ్డి స్వాగతం

**క్రైమ్ మిర్రర్, ఎల్బీనగర్, 14 జులై :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం ఒక ప్రైవేటు కార్యక్రమంలో పాల్గొనేందుకు రామోజీ ఫిల్మ్ సిటీకి విచ్చేశారు. ఈ సందర్భంగా ఆయనకు గడ్డిన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చిలుక మధుసూదన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డితో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిలుక మధుసూదన్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డితో పలు అంశాలపై మర్యాద పూర్వకంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పలు వురు స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్కెట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణీ

**సంస్థాన్ నారాయణపూరం, జూలై 14(క్రైమ్ మిర్రర్):** కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి  మునుగోడు శాసనసభ్యులు సిఫారసు తో ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన దోర్నాల సాయి భరత్ కుమార్ 60000,కర్నాటి నరేష్ 33000 రూపాయల చెక్కులను పంపిణీ చేయడం జరిగింది. ముఖ్యమంత్రి సహాయ నిధి పేద కుటుంబాలకు రోగాల బారిన పడిన వారిని ఆర్థికంగా ఎంతో ఉపయోగపడుతుందని ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ. ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ సామాజిక కార్యక్రమాలను తెలంగాణ సమాజానికి అందివ్వడం జరుగుతుందని కాంగ్రెస్ శ్రేణులు ప్రజల వద్దకు తీసుకు వెళ్లే విధంగా కృషి చేయాలని చెప్పడం జరిగింది . ఈ కార్యక్రమం టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు జక్కడి చంద్రారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో డిసిసి ఉపాధ్యక్షులు మందు గుల బాలకృష్ణ,డిసిసి కార్యదర్శులు ఏపూరి సతీష్,నోముల మాధవరెడ్డి, మండల కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి,మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, మునుగోడు నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ  ప్రధాన కార్యదర్శి రాచకొండ రమేష్ బాబు, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు చిలువేరు శంకర్,బల్గూరి శివ, బొమ్మరబోయిన రవికుమార్, క్రైమ్ మిర్రర్ రిపోర్టర్ ఉప్పల వెంకటేష్, ఐఎన్టియుసి నాయకుడు వనమోని వెంకటేశం, అంతటి స్వామి గౌడ్, ఎర్రోళ్ల ముత్తయ్య, గుండమల మల్లేష్, జక్కా నాగభూషణం, ఏపూరి శివయ్య, బద్దం గిరి గౌడ్, వేము గాలయ్య ,వడ్డేపల్లి శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# అటకెక్కిన రాయితీ సిలిండర్

- జనవరి నుండి జమకాని రాయితీ



**క్రైమ్ మిర్రర్ పెగడపల్లి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం కిందికి వచ్చే సబ్సిడీ పై 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామన్న ప్రభుత్వ పథకం మసకబారుతోంది. గ్యాస్ సిలిండర్ బుక్ చేసుకున్న వినియోగదారులకు మూడు నాలుగు రోజుల్లో కేంద్ర ప్రభుత్వం ఇచ్చే 47. 38 రూపాయలసబ్సిడీ మాత్రమే ఖాతాలో జమవుతున్నాయని  రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీ 326.62 రూపాయలు జనవరి నుండి ఇప్పటివరకు ఖాతాలో జమవడం లేదని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు.  మండల పరిషత్ కార్యాలయంలో సంప్రదించినప్పుడు మీకు సంబంధించినటువంటి డేటాలో ఎటువంటి తప్పులు లేవని, కేవైసీ సంబంధిత అంశాలన్నీ సరిగానే ఉన్నాయని  మండల పరిషత్ అధికారులు సమాధానం చెబుతున్నారు. వినియోగదారులు తమ తమ ఏజెన్సీల వద్దకు వెళ్లి తమకు సబ్సిడీ రాకపోవడానికి గల విషయమై సంబంధిత గ్యాస్ ఏజెన్సీలను సమాచారం కోరగా జనవరి నుండి వినియోగదారులు ఎవరికి కూడా రాష్ట్ర ప్రభుత్వ సబ్సిడీ అందడం లేదని, ఇది పూర్తిగా ప్రభుత్వానికి సంబంధించిన అంశమని  గ్యాస్ ఏజెన్సీలు చెబుతున్నాయి. కాంగ్రెస్ ప్రభుత్వంలో వంట గ్యాస్ భారం తగ్గుతుందని ఆశపడ్డ  పేదోడికి మళ్ళీ తలకు మించిన భారం అవుతుంది. గడిచిన నెలల సబ్సిడీ వస్తుందో, రాదో తెలియని అయోమయంలో వినియోగదారులు ఆందోళన పడుతున్నారు. ప్రజా ప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు ప్రజలకు రాయితీ సిలిండర్ డబ్బులు రాకపోవడానికి గల కారణాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, ప్రజలకు అవగాహన కల్పించి సబ్సిడీ అందే విధంగా చొరవ చూపాలని ప్రజల భావిస్తున్నారు.జనవరి నుండి సబ్సిడీ అందకున్నా కాంగ్రెస్ ప్రభుత్వం సబ్సిడీపై 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నామని సభ వేదికలపై చెప్పడం శోచనీయం.

## ఆదర్శ పాఠశాలలో ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహణ





- విద్యార్థులకు సీజన్ వ్యాధులపై అవగాహన కల్పించిన: డాక్టర్ భవాని, డా"వి. తరుణ్

**క్రైమ్ మిర్రర్, నాంపల్లి :** నాంపల్లి మండలం పెద్దాపురం తెలంగాణ ఆదర్శ పాఠశాల, జూనియర్ కళాశాలలో సోమ వారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రభుత్వ వైద్య అధికారిని భవాని సాగర్, డా"తరుణ్ ఆధ్వర్యంలో ఆరోగ్య వైద్య శిబిరం నిర్వహించబడింది. 720 మంది పిల్లలకు ఆరోగ్య సమస్యలు, కంటి సమస్యల కోసం పరీక్షలు నిర్వహించడం 36 మంది పిల్లలకు మందులు రక్త పరీక్షలు చేయడం జరిగింది. రక్తహీనత మెన్స్యూ స్ట్రాల్ పరిశుభ్రత, చర్మ వ్యాధులు, సీజనల్ వ్యాధులు గురించి అవగాహన కల్పించారు. ఆదర్శ పాఠశాల, హాస్టల్ వంట గదులను తనిఖీ చేసి, సరైన నీటి పారుదల వ్యవస్థను నిర్వహించాలని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణాన్ని ఎల్లప్పుడు పరి శుభ్రంగా  పొడిగా ఉంచాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సి హెచ్ ఓ ఏక్ నాథ్, సూపర్వైజర్ అంజలి, ఎం ఎల్.హెచ్ పి లు కళ్యాణి, ప్రశాంతి, దీపిక, ఏ ఎన్ ఏం లు సంతోష పుష్ప, ఆశాలు, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి దాతల కృషి అభినందనీయం



**నూతనకల్ ( క్రైమ్ మిర్రర్):** ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల అభివృద్ధికి దాతలు ముందుకు రావడం అభినందనీయమని పెదనెమిల కాంప్లెక్స్ హెడ్మాస్టర్ డి.శివయ్య అన్నారు. సోమవారం మండల పరిధిలోని ఎర్రపహాడు ప్రాథమిక పాఠశాలలో దాతల సహకారంతో నోట్ బుక్స్, డ్రమ్స్ ప్రధానం చేశారు.విద్యార్థుల చేతివ్రాతలు ఆణిముత్యాల్లాగ అందంగా ఉండేందుకై విద్యార్థులు సాధన  చేయడానికి అదే పాఠశాల ఉపాధ్యాయుడు సామ సవేందర్ రెడ్డి 13 వేల రూపాయల సొంత ఖర్చుతో కాపీ రైటింగ్ బుక్స్, ప్రార్ధన సమయాన ఉపకరించే 7వేల రూపాయలతో శబ్ద భేరీలను కేతం వెంకటేష్ అందించారు.ఈనాటి కార్యక్రమంలో ప్రధానోపాధ్యా యురాలు మాధవి పాల్గొన్నారు.

## ఫిట్స్ రావడంతో వ్యక్తి మృతి

**గండిపేట్(క్రైం మిర్రర్):**  ఫిట్స్ రావడంతో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘట నార్సింగి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మంచిరేవుల ప్రాంతానికి చెందిన గంజి శ్రీనివాస్ సివిల్ వర్క్ పని చేస్తున్నాడు. గత 15 రోజుల క్రితం ఇతడు తన స్వగ్రామానికి వెళ్లాడు. అనంతరం 10 రోజుల క్రితం హైదరాబాద్‌కు వస్తుండగా పిడుగురాళ్ల రైల్వే స్టేషన్ వద్ద ఆనంద్(42) ఉద్యోగం కోసం అడిగినందుకు అతడిని తనతో పాటు మంచిరేవులకు తీసుకువచ్చి పని ఇచ్చాడు. ఈ నెల 13వ తేదీన ఆనంద్‌కు ఆకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో అతడు అక్కడికక్కడే పడిపోయాడు. వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకోని మృతి చెందినట్లు నిర్ధారించారన్నారు. ఆరోగ్య సమస్యల కారణంగా ఫిట్స్ రావడంతో ఆనంద్ మరణించినట్లు ఫిర్యాదుదారుడు తెలిపాడు. కేసు నమోదు చేసిన పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురికీ తరలించారు.

# దుండిగల్ దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూలై 13 (క్రైమ్ మిర్రర్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, పరిధిలోని దుండిగల్ మున్సిపాలిటీలో శ్రీ శ్రీ దుర్గమ్మ దేవి బోనాల పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్యతిథిగా పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి హారతి సమర్పించారు.అనంతరం కంద్లకోయ సాయి గీత ఆశ్రమం పిఠాధిపతి శ్రీ శ్రీ సాయికుమార్ బాబా మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ ని శాలువాతో సత్కరించి ఆశీర్వదించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ దుండిగల్ దుర్గమ్మ తల్లి బోనాల పండుగలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. బోనాల పండుగ సందర్భంగా ఆదిశక్తి అమ్మవారు శ్రీ దుర్గమ్మ తల్లి ఆశీస్సులు దుండిగల్ ప్రజలపైన అలాగే రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు.తెలంగాణ రాష్ట్రంలో బోనాల పండుగకు చాలా ప్రత్యేకత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సిఎచ్. వేంకటేశం,జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ రెడ్డి,మాజీ సర్పంచ్ కావలి గణేష్,లింగం గౌడ్,ఆకుల ప్రేమ్ కుమార్, ఉదయ్, విశ్వనాథ్ గౌడ్, జక్కుల మల్లేశ్,అమరం ముత్యం రెడ్డి ,కొత్తపేట శ్రీను,నవీన్, నర్సింగ రావు, బాల్ రెడ్డి, లక్ష్మణ్, సదానంద్, కోటేశ్వరరావు గార్లతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## 20 వేలు ఆర్థిక సహాయం అందజేసిన ఆలూరు సాంబశివారెడ్డి

**అనంతపురం, జూలై 13(క్రైమ్ మిర్రర్):** నార్పల మండలం బొందలవాడ గ్రామానికి చెందిన వైయస్సార్సీపీ నాయకుడు, ఎస్సీ కాలనీకి చెందిన బొందలవాడ నారాయణ ఇటీవల జరిగిన ప్రమాదంలో గాయపడి అనారోగ్యంతో బాధపడుతున్నారు. వారికి ఆర్థిక సహాయంగా రూ.20,000ను రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,%ఢ%వైయస్సార్సీపీ ఎన్నారై గ్లోబల్ వింగ్ కో-ఆర్డినేటర్ ఆలూరు సాంబశివారెడ్డి అందజేశారు. ఈ సహాయాన్ని నారాయణ కుమారుడు మహేష్‌కు అనంతపురంలోని ఆలూరు సాంబశివారెడ్డి నివాసంలో అందజేశారు.

# ఖమ్మం బీసీ స్టడీ సర్కిల్లో గ్రూప్స్ ఆర్ఆర్బీ ఎస్ఎస్సి పరీక్షలకు కి ఉచిత శిక్షణ

**ఖమ్మం (క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** బీసీ సంక్షేమ శాఖ బీసీ స్టడీ సర్కిల్ ఖమ్మం ఆధ్వర్యంలో "గ్రూప్స్ (1,2,3,4) ఆర్ఆర్ బి ఎస్ఎస్ సి బ్యాంకింగ్ రిక్రూట్మెంట్లకు ఫౌండేషన్ కోర్సు ఉచిత శిక్షణ ప్రోగ్రాంను తేది 25/08/2025 నుంచి 150 రోజులు పాటు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో డిగ్రీ పాసైన అభ్యర్థులకు తెలియజేయునది. దరఖాస్తుల ప్రారంభ తేదీ 16-07-2025 దరఖాస్తుల చివరి తేదీ 11-08-2025 వరకు ఆన్లైన్లో అప్లై చేసుకోవలెను. ఆన్లైన్ వెబ్సైట్ టీజీ బీసీ స్టడీ సర్కిల్ నందు అభ్యర్థులు గ్రాడ్యుయేషన్ పూర్తిచేసే తల్లిదండ్రుల వార్షికాదాయం గ్రామీణ ప్రాంతంలో రూ.1.50 లక్షలు, పట్టణ ప్రాంతాల్లో రూ.2 లక్షల లోపు కలిగి ఉండాలి. డిగ్రీ పరీక్షల్లో అత్యధిక శాతం మార్కులు రూల్ ఆఫ్ రిజర్వేషన్ ప్రకారం అభ్యర్థుల ఎంపిక విధానం ఉంటుంది. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ.1000



చొప్పున ఐదు నెలల పాటు స్టైఫండ్ మంజూరు చేస్తారు. మరిన్ని వివరాలకు ఫోన్ నెం 08742-230848,9573859598, 9441931359,ను లేదా బిసి స్టడీ సర్కిల్- ఖమ్మం ఎన్టీఆర్ సర్కిల్, బైపాస్ రోడ్ ఆఫీస్ నందు సంప్రదించవచ్చు అని డైరెక్టర్ జి. శ్రీలత తెలిపారు.

# సర్పంచ్ ఎన్నికలు వద్దు. బుగ్గారం ప్రజా క్షేత్రంలో..

- పంచాయతీ లెక్కలు తేల్చండి - ఎన్నికలు నిర్వహించండి.
- జిల్లా కలెక్టర్ కు "చుక్క గంగారెడ్డి" విజ్ఞప్తి.

**జగిత్యాల జిల్లా బ్యూరో క్రైమ్ మిర్రర్):** గ్రామ పంచాయతీ లెక్కలు తేల్చి దోషులందరిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, చట్ట పరమైన కఠిన చర్యలు తీసుకునే దాకా బుగ్గారం సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు నిర్వహించ వద్దని సోమవారం ప్రజావాణిలో జిల్లా కలెక్టర్ బి.సత్య ప్రసాద్ కు సీనియర్ ఉద్యమకారుడు, తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు చుక్క గంగారెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆ విజ్ఞాపన పత్రం అందుకున్న జిల్లా కలెక్టర్ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి సి.హెచ్. మదన్ మోహన్ ను పిలుచుకొని ప్రజావాణి వేదికగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. అనంతరం చుక్క గంగారెడ్డి విలేఖరులతో మాట్లాడారు. బుగ్గారం గ్రామ పంచాయతీలో కోటికి పైగా నిధులు దుర్వినియోగం అయ్యాయని పేర్కొన్నారు. పంచాయతీ అధికారులు అవినీతికి పాల్పడి చర్యలు తీసుకోవడం లేదని ఆరోపించారు. క్రిమినల్ కేసులు నమోదు చేసి, ప్రత్యేకంగా నిధుల దుర్వినియోగంను పరిశీలించి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని 2024 డిసెంబర్ 6న లోకాయుక్త జారీ చేసిన ఆర్డర్ ను, 2025 మార్చి 10న జిల్లా కలెక్టర్ జారీ చేసిన ఆదేశాలను కూడా పంచాయతీ అధికారులు తుంగలో త్రొక్కారని ఆవేదన వ్యక్తం చేశారు. నియమ నిబంధనలను అనుసరించి సమగ్ర విచారణ చేసి, తగు చర్యలు తీసుకుంటూ నివేదిక సమర్పించాలని 2024 సెప్టెంబర్ 11న అప్పటి అదనపు కలెక్టర్ బి. గౌతమ్ రెడ్డి జిల్లా పంచాయతీ అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఉత్తర్వులను కూడా బే ఖాతర్ చేశారని ఆరోపించారు. సమాచార కమీషన్ ఇచ్చిన 18 ఆర్డర్లను, జిల్లా కలెక్టర్ ఆర్డీఓ ఆదేశాలను సైతం జిల్లా పంచాయతీ అధికారులు లెక్క చేయడం లేదన్నారు. లోకాయుక్త ఆర్డర్ ను జిల్లా కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్ ఉత్తర్వులను, జిల్లా అదనపు కలెక్టర్



ఆదేశాలను, సమాచార కమీషన్ తీర్పులను కూడా ధిక్కరించి, చట్టాలను, వారి విధులను, వారి బాధ్యతలను కూడా ఉల్లంఘించిన జిల్లా, డివిజనల్, మండల పంచాయతీ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు.అలాగే , మా బుగ్గారం గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగంలో బాధ్యులందరి మీద మా (చుక్క గంగారెడ్డి) పిర్యాదు మేరకే... పోలీస్ అధికారులతో.. "క్రిమినల్ కేసులు" నమోదు చేయించి, దుర్వినియోగమైన ప్రజా ధనం మొత్తం రికవరీ చేయాలని కోరారు. "ప్రత్యేక నిఘా విభాగం" అధికారుల ద్వారా బుగ్గారం ప్రజా క్షేత్రంలో%ఠ% బహిరంగ సభ ఏర్పాటు చేసి జి.పి. నిధుల లెక్కలు బహిర్గతం చేసి, "తగు కట్టుదిట్టమైన సమగ్ర విచారణ జరిపించి" వాస్తవాలను వెలికి తీసి, పూర్తి దుర్వినియోగాన్ని బయట పెట్టి బాధ్యులందరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇలాంటి పరిస్థితులు భవిష్యత్ లో మరెక్కడా కూడా జరుగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ కు చుక్క గంగారెడ్డి 20 అంశాలతో కూడిన విజ్ఞప్తి చేశారు.అప్పటి దాకా మా "బుగ్గారం గ్రామ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు" నిర్వహించ వద్దని ప్రత్యేకంగా తమరిని వేడుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కు అందజేసిన వినతి పత్రం లో చుక్క గంగారెడ్డి పేర్కొన్నారు. లేని పక్షంలో రానున్న ఎన్నికల సమయంలో రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం హై కోర్టు ను ఆశ్రయించి "ఎన్నికలపై స్టే ఆర్డర్" తెస్తామని చుక్క గంగారెడ్డి స్పష్టం చేశారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

**ప్రభుత్వ జూనియర్ కళాశాల నూతన భవనం ఏర్పాటు చేయాలి**

**జూనియర్ కాలేజీ విద్యార్థులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలి**

**ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యు అభిమన్యు**

**భద్రాద్రి కొత్తగూడెం జూలై14:** ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలని, కళాశాల నూతన భవనం ఏర్పాటు చేయాలని, జూనియర్ కాలేజీ విద్యార్థులకు మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బయ్యు అభిమన్యు అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో టేకులపల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సెమినార్ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు సరైన ప్రయోగశాలలు లేకపోవడంతో వారు ప్రయోగాలు చేయడంలో వెనుకంజలో ఉన్నారని అన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని వారు ఖండించారు. కనీసం విద్యార్థులకు తాగడానికి నీళ్ల లేనటువంటి పరిస్థితి ఉందని విద్యార్థులు బయట నుంచి వాటర్ కొనుక్కొని వస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కళాశాలలలో క్లాస్ రూమ్ లో ఫాన్స్, మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలో ఉండుట కారణంగా గోడలు తడిచి విద్యార్థులు కరెంట్ షాక్ కు గురయ్యే అవకాశాలు ఉన్నాయని, వాటి స్థానంలో అదనపు గదులు అదన భవనాలు నిర్మించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఇన్ని సమస్యల వలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండట కారణంగా విద్యార్థులు వీటిలో చేరడానికి ఎక్కువగా మొగ్గుచూపడం లేదని, సమస్యలను పరిష్కరించని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహిస్తామని జిల్లా అధికారులను, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే స్థానిక శాసనసభ్యులు చొరవ తీసుకొని జూనియర్ కళాశాల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షాన విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు కిషోర్, కళాశాల విద్యార్థులు సుమంత్, ప్రవీణ్, సురేష్, లక్ష్మణ్, మహేశ్వరి, సుశీల తదితరులు పాల్గొన్నారు.